కర్నూలు । నంద్యాల
వార్త
11 జూలై 2025 శుక్రవారం పేజీలు 4

## విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలి : జిల్లాకలెక్టర్



**వెల్దుర్తి,జులై10 ,ప్రభాతవార్త**

విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని కర్నూలు జిల్లాకలెక్టర్ పి.రంజిత్‌బాష అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్‌కు జిల్లాకలెక్టర్ రంజిత్‌బాష,డిఇఓ శ్యాముల్‌పాల్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.వారిని పాఠశాల హెచ్‌ఎం చంద్రావతి,పేరెంట్స్ కమిటీ ఛైర్మెన్ దాదిపోగు రాజేష్‌లు విద్యార్థినీలతో కలిసి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖమంత్రి పాఠశాలల అభివృద్ధి,విద్యార్థుల భవిష్యత్‌పై ప్రత్యేకదృష్టి పెట్టారన్నారు.విద్యార్థులకు యూనిఫామ్స్,కిట్లు,పాఠశాలల్లో మౌలికవసతుల ఏర్పాటు,నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ప్రతి ఏడాది మెగా పేరెంట్స్,టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.మీ కోసం మీ తల్లితండ్రులు ఏంతో కష్టపడుతున్నారన్నారు.మీరు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలన్నారు.కలెక్టర్ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.మొక్కలను వారి తల్లిపేరు మీద వారి ఇళ్లలో మొక్కలు నాటాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేస్తూ ప్రక్కన ఉన్న విద్యార్థుల యోగక్షేమాలు అడిగారు.పూర్వపువిద్యార్థులు షైనింగ్‌స్టార్ అవార్డులు కైవసం చేసుకున్న మేఘన,లావణ్య,తనిష్క 10వ తరగతిలో ఏ విధంగా మార్కులు సాధించాలని మోటివేషన్ స్పీచ్ ఇచ్చారు.పోలీస్ అధిఆరులు గంజాయి, డ్రగ్స్, సైబర్‌నేరాలు,ఈవ్‌టీజింగ్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యారుల తల్లి తండ్రులు మ్యూజికల్ ఛైర్స్,కబడ్డీ తదితర ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో డిఇఓ శ్యాముల్‌పాల్,మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఎంపిడిఓ సుహాసినమ్మ,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్,హెచ్‌ఎం చంద్రావతి,పేరెంట్స్ కమిటీ ఛైర్మెన్ దాదిపోగు రాజేష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిల్లలు బంగారు భవిష్యత్తుకోసం బడి వైపు ఒక అడుగు

**– మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల, జూలై 10, ప్రభాతవార్త ప్రతినిధిః**

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం చదువుల పండుగ మెగా పీటిఎం-2.0 కార్యక్రమంలో భాగంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనలతో నంద్యాల నియోజకవర్గంలో వెటర్నిటి హాస్పిటల్ దగ్గర గర్ల్స్ హైస్కూల్ నందు గురువారం నిర్వహించి తలింద్రుడులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర న్యాయశాఖ, మరియ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. ఈసందర భ్ంగా మంత్రి మాట్లాడుతూ విద్యతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మంత్రి నారా లోకేష్ అలోచించి కార్పొరేషన్ స్థాయిలో విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకువచ్చారన్నారు. పాఠశాలల విద్యార్థులు ఎలా చదువుతున్నారన్న విషయంపై తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు వివరించేందుకు ఈ ఆత్మీయ సమావేశంలో ప్రొగ్రెస్ రిపోర్టులు అందజేయడం జరుగు తుందన్నారు. అనంతరం సర్వేపల్లి రాధకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను విడుదల చేసి పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో విద్యాశాఖాధికారులు, స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమిలో.. బీటలు..!

- మారుతున్న రాజకీయ లెక్కలు..!
- ప్రజల్లోకి టీడీపీ తొలి అడుగు దూరంగా జనసేన..
- బీజేపీ సొంతంగా బలం పెంచుకోవడంపై ఫోకస్
- జగన్ కౌంటర్ గా కార్యాచరణ అమలు
- అంతుబట్టని బీజేపీ వ్యూహం
- కాషాయ నేతల వ్యాఖ్యల్లో మర్మమేమిటో..!
- నోరుమెదపని జనసేన అధిష్టానం..
- ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ..






**ప్రస్తుతం ఎన్నికలు లేవు.. అయినా జిల్లాలో రాజకీయం ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం గ్రామాలు.. పట్టణాలు.. ఎక్కడబడితే అక్కడ ఇదే చర్చ నడుస్తోంది. కూటమి సర్కార్ ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా సుపరి పాలన పేరుతో ప్రజల్లో వెళ్లే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇదంతా బాగానే ఉంది... అయితే ఇక్కడ ప్రజలకు వస్తున్న అనుమానాలను ఎవరు నివృత్తి చేస్తారో అర్థంకావడంలేదు. తెలుగు దేశం శాసనసభ్యులు, నేతలు ప్రజల వద్దకు వెలుతున్నారు. ఎన్నికల్లో ఎగిరిన మూడు జెండాల్లో పసుపు జెండాలు మాత్రమే కన్పిస్తుండడం ప్రజల్లో చర్చకు దారితీస్తోంది.**

**కర్నూలు ప్రతినిధి, జులై 10,ప్రభాతవార్త :** ప్రభుత్వం సాధించిన విజయాలు మూడు పార్టీలతో ఏర్పడిన కూటమికి దక్కుతుందనే చర్చ ప్రజల్లో సాగుతోంది. ఈ క్రమంలో టీడీపీ నేతలు మాత్రమే తొలి అడుగు పేరుతో ప్రజల్లోకి వెళ్లటం ఏంటనేది ఆసక్తికరంగా మారుతోంది. ఈ కార్యక్రమంలో నేరుగా టీడీపి ప్రజాప్రతినిధిలు పాల్గొంటున్నారు. జనసేన నాయకులు మాత్రం మాత్రం దూరంగా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ సైతం తొలి అడుగుకు దూరంగా ఉంది. జనసే న, బీజేపీ ఇందులో భాగస్వామ్యం ఎందుకు తీసుకోవటం లేదనేది అంతు చిక్కని అంశంగా మారుతోంది. అటు వైసీపీ ఏడాది పాలనలో హామీల విస్మరణ.. వైఫల్యాల పైన ప్రజల్లోకి వెళ్లుతుంది. ఈ సమయంలో కూటమిలో పరిణామాలు కీలకంగా మారుతున్నాయి. ఏం జరుగుతోంది ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాల గురించి ప్రజల్లోకి వెళ్తున్న సమయంలో.. దీనిని మూడు పార్టీలు సంయుక్తంగా నిర్వహించక పోవటం కొత్త చర్చకు కారణమవుతోంది. టీడీపీ నేతలు మాత్రమే ప్రజల్లోకి వెళ్లటం ఏంటనే చర్చ జరుగుతోంది. దీంతో.. కూటమి పార్టీల మధ్య ఏం జరుగుతుందనే అంశం పైన విశ్లేషణలు మొదలయ్యాయి. భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సమిష్టిగా మూడు పార్టీలు నిర్వహిస్తే.. కలిసి కట్టుగా ప్రజల్లోకి వెళ్లటంతో సానుకూల సంకేతాలు వెళ్తాయని.. ఇప్పుడు వేర్వేరుగా ఉండటం ద్వారా కొత్త సందేహాలకు అవకాశం ఇచ్చినట్లవుతుందనే విశ్లేషణలు మొదలయ్యాయి. ఈ కార్యక్రమం లో బీజేపీ, జనసేన పార్టీలు దూరంగా ఉండటం పైన కూటమి నేతలు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

**తొలి అడుగులో కన్పించని భాగస్వామ్యం..!**

కూటమి పార్టీలు సొంతంగా బలం పెంచుకోవటం పైన ఫోకస్ చేస్తున్నాయి. ఏడాది పాలన పైన టీడీపీ నేతలు తొలి అడుగు పేరుతో ప్రజల్లో కి వెళ్లారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జనసేన దూరంగా ఉన్నాయి. జిల్లాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎక్కడా భాగస్వామ్య పార్టీలు కన్పించడంలేదు. ఇటు జగన్ లక్ష్యంగా టీడీపీ వ్యూహాలు అమలు చేస్తోంది. జగన్ కౌంటర్ గా కార్యాచరణ అమలు చేస్తున్నారు. ఇదేసమయంలో బీజేపీ నేతలు ఏపీ కేంద్రంగా తీసుకుంటున్న నిర్ణయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. కొత్తగా చేసిన నియామకాలతో పాటుగా తాజాగా చేస్తున్న డిమాండ్లపైన కూటమిలో చర్చ మొదలైంది. ఎంతో కాలంగా బీజేపీ రాజకీయంగా ఎదగాలని ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పుడు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని డిసైడ్ అయింది. ఏపీకి అమిత్ షా వచ్చిన సమయంలో పార్టీ నేతలకు ఇదే అంశాన్ని స్పష్టం చేశారు. కూటమిలో.. ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నా.. పార్టీ సొంతంగా బలం పెంచుకోవటం పైనే నేతలంతా నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేసినట్టు సమాచారం.

### అసలు ఏమి జరుగుతోంది..?

జిల్లా రాజకీయాల్లో కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అయిన వేళ చంద్రబాబు కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఏడాది పాలన పైన ప్రజల్లోకి వెళ్లి వివరించేందుకు తొలి అడుగు పేరుతో పర్యటనలు ప్రారంభించారు. అయితే, ప్రభుత్వ విజయాలపై చేస్తున్న కార్యక్రమానికి బీజేపీ, జనసేన దూరంగా ఉన్నాయి. జిల్లాలో ప్రస్తుతం ఇదే రాజకీయ చర్చ. చంద్రబాబు కుప్పం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభించారు. అయితే జనసేన అధినేత పవన్ పాల్గొన లేదు. అయితే, ఈ కార్యక్రమం టీడీపీ సోలోగా నిర్వహిస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న జనసేన, బీజేపీ ఈ కార్యక్రమంలో ఎందుకు పాల్గొనటం లేదనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## విద్యార్థులు కష్టపడి చదివితే ఎంతటి లక్ష్యానైన సాధిస్తారు-కలెక్టర్



**వెలుగోడు, జూలై10, ప్రభాతవార్త**

విద్యార్థులు కష్టపడి చదివితే ఎంతటి లక్ష్యానైన సాధిస్తారని నంద్యాల జిల్లా కలెక్టర్ గునియా రాజకుమారి అన్నారు. గురువారం వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం 2.0 కార్యక్రమానికి అమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల మౌలిక వసతుల గురించి ప్రధానోపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెలుగోడు పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు సుల్తాన్‌మోహిద్దీన్, జయరామిరెడ్డి, లక్ష్మీనారా యణలు పాఠశాల యందు పై భవనానికి అసౌకర్యమైన మెట్లు ఉన్నాయని, వాటిని తొలగించి సౌకర్యమైనటువంటి మెట్లు ఏర్పాటు చేయాలని, అలాగే అని తరగతుల విద్యార్థులుకు బెంచీలు కల్పించాలని, ఉర్థూ మీడియం విద్యార్థులకు పాఠ్యపుస్తకాల కొరత ఉందని అమె దృషి వెళ్ళగా స్పందించి వాటిని త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు. అనంతరం మెగా పేటీఎం కార్యక్రమంలో అమె మాట్లాడుతూ పాఠశాల యందు విద్యార్థులకు విద్య నేర్పించడంలో ఉపాధ్యాయుల ఎంత పాత్ర ఉందో , ఇంటి వద్ద వారి విద్యార్థుల ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు ఎంత వరకు నేర్చుకుంటానే తెలుసుకోవాల్సిన భాద్యత తల్లిదండ్రులకు ఉందన్నారు. విద్యార్థి చదువులో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయంగా తమ భాద్యత నిర్వహిస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువు కుంటున్న విద్యార్థులకు ప్రతి ఒక్కరికి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగ్స్, షూ, పౌష్టికరమైన మధ్యాహ్న భోజనంతో పాటు తల్లివందనం లాంటి ఎన్నో సదుపాయాలను కల్పిస్తుందన్నారు. విద్యార్థులను వాటి సద్వినియోగం చేసుకొని మంచి విద్యాబుద్దులు నేర్చుకొని భవిష్యత్తు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం మెగా పేటీఎం పురస్కరించుకొని నిర్వహించిన అటపోటీల్లో గెలుపొందిన వారికి అమె బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు మేజర్ గ్రామపంచాయితీ సర్ప ంచ్ వేల్పుల జయపాల్, ఎస్ఎంసీ ఛైర్మన్ భాషా, ఉపాధ్యాయులు మొయినుద్దీన్, రామకృష్ణ, మొహమ్మద్ ఫైజుల్లా, శర్మ, రఫీ, అహమ్మద్ హుసేన్, శ్రీనివాస అచారి,ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## II సీట్లకు పరిమితం చేసినా.. వైసీపీ నేతలు మారలేదు

**: రాష్ట్ర మంత్రి టీజీ భరత్**



**కర్నూల్ హాస్పిటల్ జులై 10 ప్రభాతవార్త :** ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా వైఎస్సార్సీపీ నేతలు ఇంకా మారలేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూల్‌లోని 13వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ఏడాది పాలనపై ప్రజలు పూర్తి సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఏ ఇంటికి వెళ్లినా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయన్నారని చెప్పారు. తల్లికి వందనం పథకం దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. అందుకే ప్రజల వద్దకు వెళ్లి వీటన్నింటిని వివరించి ఇంకా నాలుగేళ్లలో చేయాల్సిన అభివృద్ధి గురించి అర్థమయ్యేలా వివరిస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం మరో రెండు మూడు దశాబ్దాలు ఇలాగే కొనసాగితే దేశంలో నెంబర్ వన్ స్టేట్‌గా ఏపీ ఉంటుందని మంత్రి టీజీ భరత్ చెప్పారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే.. తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యేపై ఇష్టాను సారంగా వ్యాఖ్యలు చేయడం దారుణమని మండిపడ్డారు. ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం వైఎస్సార్సీపీ పార్టీ నాయలకులకే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నప్పటికీ ఆయన ఇంకా వాటిని సమర్థించుకోవడం తగదన్నారు. ఒకవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నప్పటికీ ఎవరో ఏదో మూలన చెప్పిన వ్యాఖ్యలను పట్టుకుని దాన్నే పెద్దగా చూపిస్తూ సాక్షి పేపర్‌లో, ఛానెల్‌లో వార్తలు రాస్తున్నారని మండి పడ్డారు. సాక్షి పేపర్‌ను, ఛానెల్‌ను బ్యాన్ చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్పొరేటర్ విజయ్ లక్ష్మీ, వార్డు ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జీలు, కో క్లస్టర్ ఇన్చార్జీలు, బూత్ ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయి రహిత సమాజమే.. లక్ష్యం..!




**– ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ**


**దేవనకొండ, జూలై10, ప్రభాతవార్త;**

డ్రగ్స్, గంజాయి రహిత సమాజమే మన లక్ష్యమని రాష్ట్ర ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ, జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం ప్రశాంతి అధ్యక్షతన నిర్వహించిన మెగా టీచర్స్ పేరెంట్ విద్యార్థులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఐజీ, ఎస్పీ పాల్గొన్నారు. గత యేడాది 10, 9వ తగరతుల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేశారు. ఈ సందర్భంగా ఐజీ, ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమన్నారు. సమిష్టి కృషితో డ్రగ్స్‌ను పారద్రోలుదామని, డ్రగ్స్ వద్దు బ్రో అని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తోందన్నారు. డ్రగ్స్ నిషేధిత గ్రామంగా రాష్ట్రంలోనే కప్పట్రాళ్ల గ్రామం మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలంటే పిల్లలతోనే సాధ్యమన్ననరు. 10వ తరగతిలో వంద శాతం ఫలితాలు విద్యార్థులు సాధించాలన్నారు. గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఐక్యంగా జీవించాలన్నారు. ఎక్కడైనా గంజాయి సాగు, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం తదితర వివరాలు తెలిస్తే టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి రాష్ట్ర ఫెడరేషన్ ఛైర్మన్ బొజ్జమ్మ, పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, దేవనకొండ సీఐ వంశీనాథ్, ఎంపీటీసీ చింతమాను రూప్మ, విశ్రాంత హెచ్ఎం రామరాజు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ రమేష్‌నాయుడు, వ్యవసాయ అధికారి అక్బర్‌బాషా, సే ట్రీస్ మేనేజర్ నారాయణ, నవ యూత్ అసోసియేషన్ సీఈఓ నరసింహులు, ఈగల్ టీం ఎస్ఐ సుజన్‌కుమార్, గ్రామస్తులు మల్లికార్జున, మధు, ఈరన్న, ఎల్ఐసీ రాజు, చింతమాను రవికుమార్, ఈగల్ టీం సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.










# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది..

**– జిల్లా పట్టుపరిశ్రమ డిప్యూటీ డైరెక్టర్ నగేష్**

**పగిడ్యాల, జూలై 10, ప్రభాతవార్త :**

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరప్రదమైనదనీ జిల్లా పట్టుపరిశ్రమ డిప్యూటీ డైరెక్టర్ మండల ప్రత్యేక అధికారి కె.నగేష్ అన్నారు. తల్లిదండ్రుల ఉపాధ్యాయుల అత్మీయ సమ్మేళనంలో గురువారం స్థానిక జెడ్పీ పాఠశాలలో హెచ్ఎం కె.మధుసూధనరావు అధ్యక్షతన జరిగింది. ఈ సంద్భంగా డిప్యూటీ డైరెక్టర్ మండల ప్రత్యేక అధికారి నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువు సంస్కారం పుష్కలంగా ఉన్నాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాలనీ, క్రీడలవల్ల మానసిక వికాసం పెంపొందుతుందన్నారు. విద్యార్థులు లక్ష్యంపెట్టుకోవాలనీ గమ్యం చేరుకునేవరకు విశ్రమించరాదన్నారు. ఉన్నత విద్యావంతుల స్పూర్తితీసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. మా అమ్మ నాన్నలు నిరాక్షరస్యులైనా నన్ను చదివించారనీ, దీపం వెలుగులో చదువుకున్నాననీ, మానాన్న చదువుతున్నారా లేదా అనీ పర్యవేక్షించేవారన్నారు. పాఠశాలకు 8కిలోమీటర్లు వెళ్లి 8కిలోమీటర్లు తిరిగి ఇంటికి చేరుకునేవాడినన్నారు. కష్టపడి చదివి ఉద్యోగం సంపాధించాననీ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ హోదాలో కొనసాగుతున్నానన్నారు. ఇప్పుడు మా కుటుంభంలో అందరు విద్యావంతులయ్యారన్నారు. ఇద్దరు కుమారులు ఉన్నత ఉద్యోగస్తులుగా కొనసాగుతున్నారన్నారు. దీనికి కంతటికి కారణం చదువు. చవువు వల్ల సమాజంలో గౌరవం లభిస్తుంది, అర్థికంగా



అభివృద్ది చెందవచ్చున్నారు. పిల్లల సుఖంకోసం తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తూ మీ కోసం ఎన్నో కలలు కంటున్నారనీ, కావున బాగా చదువకుని వారి కలలు నిజం చేసి దేశభవిషత్తుకు ఉపయోగపడాలనీ జిల్లా పట్టుపరిశ్రమ డిప్యూటీ డైరెక్టర్ కె.నగేష్ అన్నారు. హెచ్ఎం కె. మధుసూధనరావు మాట్లాడుతూ మెగా పేరెట్స్,టీచర్స సమావేశం ముఖ్యఉద్దేశ్యం పిల్లల భవిషత్తు తల్లిదండ్రులతో చర్చించి సమగ్రపురోభివృద్ధిపాటు పడేందుకు ప్రభుత్వం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇలా చేపట్టడం ప్రపంచ రికార్డుగా చరిత్రలో నిలిచిపోతుందనీ, ఈఘనత సిఎం చంద్రబాబు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ కు దక్కుతుందన్నారు. టీచర్ల కొరతలేదనీ, అంకితభావంతో పనిచేస్తున్నారు. డైట్ లెక్చరర్ కార్యక్రమ పర్యేవేక్షకులు మధు మాట్లాడూ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేస్తారనీ, అయితే ఇంటికి వచ్చిన అనంతరం తమ పిల్లలు చదువుతున్నారా లేదా అనీ



పరిశీలించడంతోపాటు పాఠశాలకు తరచుగా వచ్చి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు.మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న, పూర్వపు విద్యార్థులైన మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, దామోదరరెడ్డి , పుల్యాల రాజశేఖరెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, మాజీ దేవాలయాల పరిరక్షణ కమిటీ చైర్మెన్ బొగ్గుల శివారెడ్డి, శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగ సంఘం జిల్లా మాజీ కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా పట్టపరిశ్రమ డిప్యూటీ డైరెక్టర్ కె.నగేష్, ఇటీవల జీనియర్ అసిస్టెంట్గా పదవీవిరమణ చేసిన జి.వెంకటేశ్వర్లు పాఠశాల హెచ్ఎం ఆధ్వర్యం దుశ్శాలువాతో సన్మానం చేశారు. అదేవిధంగా పూర్వపు విద్యార్థులు గురుపూర్ణమి సందర్బంగా హెచ్ఎం మధుసూధనరావు, క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి, లెక్కలు టీచర్ పెరుమాళ్ళ మోహన్దాసు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, పాఠశాల పెరెంట్స్ కమిటీ చైర్మెన్ అంకిరాపల్లె నాగరత్నం, వాసురెడ్డి,భూషిరెడ్డి, గ్రామపెద్దలు, పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# మధ్యవర్త్తిత్వంతో సత్వర సులబతర న్యాయం

**– జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ –బనగానపల్లె సివిల్ జడ్డి కోర్టులో మధ్యవర్తిత్వంపై వారోత్సవాలు**

**బనగానపల్లె, జూలై 10, ప్రభాతవార్తః**




సుప్రీంకోర్టు మధ్యవర్తిత్వ విభాగ అదేశాల మేరకు రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ జిల్లా న్యాయసేవా అధికార సంస్థ అదేశాల మేరకు 10వ తేది నుంచి 16 వరకు మధ్యవర్తిత్వంపై అవగాహన వారోత్సవాల్లో భాగంగా మండల న్యాయసేవా అధికార సంస్థ జడ్జి ప్రతిమ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సివిల్జడ్జి కోర్టు అవరణలో న్యాయవాదులకు పిడియేషన్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయవాదులకు మిడియేషన్ వల్ల కలిగి లాభాలు, అలాగే మిడియేషన్ ఉపయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరించాలో తెలిపారు. ఈమిడియేషన్ వల్ల సమయం వృదాకాదు, డబ్బు ఖర్చుచేయాల్సి అవసరం లేదు. కక్షిదారులకు త్వరగా న్యాయం లభిస్తుందని తెలిపారు. మిడియేషన్ ద్వారా పరిష్కారం అయిన కేసులపై అప్పిల్కు అస్కారం లేదని తెలిపారు. వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నామ మార్గంగా సివిల్ ప్రొసిజర్ కోడ్లోని సెక్షన్ 89 కింద పరిగణించేదే మధ్యవర్తత్వం అన్నారు. దీని వల్ల కోర్టులో కేసులు విచారణ వరకు వెళ్లకుండా పరిష్కరించుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో బనగానపల్లె బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ ఖాజా వుశేన్, శిక్షణ పొందిన న్యాయవాదులు జగన్నాధ్రెడ్డి, ఆజాం వుశన్, ప్రకాష్రెడ్డి, శ్రీనివాసమూర్తి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**– భక్తులతో కిట కిటలాడిన సాయిబాబా ఆలయాలు – ఆలయ కమిటీల అధ్వర్యంలో అన్నదాన వితరణ**

**బనగానపల్లె, జూలై 10, ప్రభాతవార్తః**



మండలంలోని గురువారం గురుపౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం ఇవ్వడం సాంప్రదాయభాగంలో వస్తుంది. గురువును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరునికిగా పూజించడం అనేది అనవాయితీ. అజ్ఞానం అనే అంధకారాన్ని పోగొట్టి విజ్ఞానజ్యోతులు వెలిగించే వ్యక్తి గురువు. విద్యాబుద్దులు నేర్పి వికాసం వైపు నడిపించే మహోన్నత వ్యక్తి గురువు. ఆషాడమాసంలో వచ్చే పౌర్ణమిని గురుపౌర్ణమిగా నిర్వహించడం అచారం. వేదాలు రచించి వ్యాసుడు జన్మించిన రోజుగా ప్రజల నమ్మకం, జగతిని జాగ్రత్త పరిచిన గురువుదేవులను నేడు పూజించడంమ అనవాయితీ. బనగానపల్లె పట్టణంలో ప్రదానంగా సాయిబాబా ఆలయాలకు భక్తులు ఉదయం నుంచే బారులు తీరి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీసాయిబాబా ఆలయాల్లో రవ్వలకొండపై వెలసిన శ్రీఅట్టి మునిస్వామి దేవస్థానంలో శ్రీఅచ్చమాంబ మాతదేవస్థానంలో ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీవీరప్పయ్య స్వామి దేవస్థానంలో గురుపౌర్ణమి శోభా నెలకొంది, అవుకు మెట్టసమీపంలోని శ్రీషిర్డిసాయిబాబా మందిరం ఆంజనేయస్వామి దేవస్థానం యాగంటిపల్లె రోడ్డులో వున్న శ్రీషిర్డిసాయిబాబా సేవాశ్రమాల్లో అయా ఆలయ కమిటీ ఉదయం నుండే భక్తులచే సాయి విగ్రహాలకు పాలాభిషేకం చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక అట్టిమునిస్వామి దేవస్థానంలో ఆలయ నిర్వాహకులు దొంతా వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో భక్తులు వ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఈసందర్భంగా దేవస్థానంలో గీతాపారాయణం, గావించే పూజ్యగురువులు, ప్రముఖ గీతాపారాయణ ప్రవచకుడు రామశేషయ్యకు సముచిత రీతిన సన్మానించి ఆయనపట్ల తమకున్న భక్తిభావాన్ని చాటుకున్నారు. అన్ని ఆలయాల వద్ద ఆలయ కమిటీ వారు అన్నదాన వితరణ గావించారు.

# తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య సమన్వయం ఉండాలి..

**– ఘనంగా మెగా పిటిఎం దినోత్సవం..**

**కోసిగి, జూలై 10, ప్రభాతవార్త :**



ఉపాధ్యాయులు పిల్లలను ప్రేమిస్తునే వారి జీవిత పాఠాలు నేర్పించాలని, అలాగే తల్లిదండ్రులు, టీచర్ల మధ్య సమన్వయం ఉండాలని పాలకుర్తి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం గురు పూజోత్సవంలో భాగంగా మెగా పిటియం కార్య క్రమం మండలంలోని పలు పాఠశాలలల్లో ఘనంగా నిర్వహించారు. కస్తూరీభాగాంధీ బాలికల విద్యాలయంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పాలకుర్తి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పిల్లలనుతమ పిల్లలుగా భావించి వారికి జీవిత పాఠాలను నేర్పించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రయత్నించాలనా న్నరు. ఇక కస్తూరీభాగాంధీ బాలికల విద్యాలయం నిర్మించేందుకు అవసరమైన స్థలంను తమ తండ్రి పేరిట ఇవ్వడం జరిగిందన్నారు.. పాఠశాలలో ఏవైన సమస్యలు ఉంటేతమ దృష్టికి తీసుకురావాలనా న్నరు. ప్రస్తుతం పాఠశాలలో మంచినీటి కొరతగా ఉన్నట్లు తెలియడంతో తన వంతు సహకారంగా రూ.20వేలునుఅందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థినీలు చేసిన పలు విన్యాసాలు ఆకట్టుకున్నాయి.. అలాగే జిల్లాపరిషత్ బాలుర పాఠశాల, బాలికల పాఠశాలఅంతేకాక మండలంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు..

# ఎన్డిఏ ప్రభుత్వంలో మహిళలకే పెద్దపీఠ

**: ముఖ్యమంత్రి కార్యక్రమంలో పిన్నాపురం గ్రామ సర్పంచ్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలసి జలహారతి : నియోజకవర్గ స్థాయిలో ఎంఎల్ఏ సహకారంతో మహిళలకు ప్రత్యేక గుర్తింపు : మహనంది గంగాదేవి, టిడిపి యువ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా :మండల అబ్జర్వర్ రాజేంద్రారెడ్డి హర్శం**

**ఆత్మకూరు,జూలై10,ప్రభాతవార్త:**



రాష్ట్రంలో ఎన్డిఏ ప్రభుత్వం మహిళలకు పెద్దపీఠ వేసింది. అనే విషయం మరోసారి నిరూపించుకుంది. శ్రీశైలం నియోజకవర్గంలో డ్యామ్ క్లస్టర్ గేట్లు ప్రారంభించేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జలహారతి కార్యక్రమాని ప్రారంభిస్తున్న నేపధ్యంలో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గంలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం పై ఆత్మకూరు మండలం పిన్నాపురం గ్రామానికి చెందిన టిడిపి గ్రామ సర్పంచ్ మహనంది గంగాదేవి, టిడిపి యువ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండల అబ్జర్వర్ రాజేంద్రారెడ్డిలు బుధవారం హర్శం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పార్టీ జెండా బుజంపై మోసి టిడిపి పార్టీ గెలుపు కోసం పనిచేసి నియోజకవర్గ స్థాయిలో మహిళ శక్తి కార్యక్రమాలను పెద్దఎత్తున్న నిర్వహించడం జరిగిందన్నారు. వైసిపి పార్టీ అధికారంలో ఐదు సంవత్సరాల పాలనలో పిన్నాపురం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో టిడిపి పార్టీ ఘన విజయం సాధించిందని గుర్తు చేశారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గంలో ప్రజల శ్రేయోస్సు కోసం పాటుపడే ప్రజా నాయకుడని అన్నారు. నేడు మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఇస్తూ రాష్ట్రంలో ఎన్డిఏ ప్రభుత్వం మహిళలకు పెద్దపీఠ వేయడం ఇదే అని వివరించారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలహారతి ద్వారా కృష్ణజలాలతో రైతన్నల పంటలు పుష్కలంగా పండుతాయని కొనియడారు. ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నియోజకవర్గ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# భవిత కేంద్రంలో మెగా పేరెంట్స్ మీటింగ్

**– విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి**

**ఆలూరు, జూలై10, ప్రభాతవార్త;**



సమగ్ర శిక్ష అధికారుల ఆదేశాల మేరకు ఆలూరు పట్టణంలోని భవిత కేంద్రంలో గురువారం ఉపాధ్యాయుడు రామదాసు ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ మీటింగ్ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల్లోపు దివ్యాంగులకు భవిత కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ, ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు, వారికి సంబంధించిన అలవెన్సులు అందించడం, ఉప కరణాలు అందజేస్తామన్నారు. 9, 10వ తరగతి చదువతున్న దివ్యాంగులకు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ అందిస్తామన్నారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం రూ.6 వేలు పింఛన్ను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ భవిత కేంద్రంలో పిల్లలు ప్రత్యేక శిక్షన ద్వారా అభివృద్ధి చెందడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట

**– ఎంపీ బస్తిపాటి నాగరాజు – పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ**



దేవనకొండ, జూలై10, ప్రభాతవార్త; కూటమి టీడీపీ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసిందని ఎంపీ బస్తిపాటి నాగరాజు, రాయలసీమ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొని మాటాల్డఆరు. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ వస్తోందన్నారు. తల్లికి వందనం అందించి విద్యాంధ్రగా తీర్చిదిద్దామన్నారు. మెగా డీయస్సీ ద్వారా రాష్ట్రంలో 16 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కర్నూలుకు జిల్లాకు డీఎస్సీ ద్వారా 2700 పోస్టులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం విద్యార్థినీలకు అందించే ప్రోత్సాహకాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలను బాగా చదివించాలన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 910 మంది విద్యార్థులకు గానూ 840 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద రూ.1.30 కోట్లు అందించామన్నారు. మిగిలిన 70 మంది విద్యార్థులకు సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమయ్యిందని, త్వరలోనే అందిస్తామన్నరు. అలాగే విద్యార్థులకు కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా అందిసోందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. పాఠశాల హెచ్ఎం నజీర్అహ్మద్, ఎంఈఓలు తిమ్మారెడ్డి, విజయనిర్మలదేవి, తహసీల్దార్ రామాంజనేయులులు, ఎంపీడీఓ జ్యోతి, టీడీపీ మండల నాయకులు ఉచ్చీరప్ప, రామారావునాయుడు, రాజశేఖర్గౌడ్, మల్లికార్జునగౌడ్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ షేక్షావలి, దేవనకొండ సర్పంచ్ బండ్లయ్య, బడిగింజల రంగన్న, వీరేష్, మలకన్న, వెలమకూరు సర్పంచ్ భాస్కర్, శ్రీనివాసులు, లక్ష్మన్న పాల్గొన్నారు.

# శ్రీమఠంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**– తులసీవనంలో పీఠాధిపతి ప్రత్యేక పూజలు – అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**మంత్రాలయం, జూలై10, ప్రభాతవార్త;**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీమంఠ పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పీఠాధిపతి తులసీవనంలో ఉన్న మృత్తికకు ప్రత్యేక పూజలు చేశారు. మృతికను సువర్ణ పల్లకిలో అశేష భక్తుల మధ్య ఊరేగింపుగా శ్రీ మఠానికి తీసుకొచ్చారు. మృత్తికను రాఘవేంద్రస్వామి బృందావనానికి అలంకరణ చేశారు. పీఠాధిపతి విశేష పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. ఈ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

**– భక్తులతో శ్రీమఠం కిటకిట.. – వేలాది మంది దర్శనానికి రాక**

**– అన్ని ఏర్పాట్లు చేసిన శ్రీమఠం అధికారులు**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం గురువారం వేలాది మంది భక్తులతో కిటకిటలాడింది. అధిక సంఖ్యలో మంత్రాలయానికి భక్తులు తరలిరావడంతో ఎక్కడికక్కడ వాహనాలతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. శ్రీమఠం పరిసరాలు, పరిమళ ప్రసాద కౌంటర్లు, తుంగభద్ర నదీ తీర ప్రాంతాలు భక్తులతో విరాజిల్లింది. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో శ్రీమఠం అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. అన్నపూర్ణ భోజనశాల, పరిమళ ప్రసాదం తదితర సేవలను భక్తులకు ఏర్పాటు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు భక్తులకు ఫల, పుష్ప, మంత్రాక్షింతలతో ఆశీర్వదించారు.

# విద్యతోనే పిల్లలకు బంగారు భవిష్యత్..

**: కౌన్సిలర్ వెళ్లాల లలితమ్మ**

**ఆదోని , జులై 10, ప్రభాతవార్త :**



విద్యార్థులకు విద్యతోనే బంగారు భవిష్యత్తు అని కౌన్సిలర్ లలితమ్మ అన్నారు. గురువారం ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి నగర్ 35వ వార్డు నందు హైస్కూల్ మరియు చిన్న స్కూల్ ప్రధానోపాధ్యాయులు శివజ్యోతి మరియు రాముడు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన పిల్లలు తల్లిదండ్రుల సమావేశం పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 35వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెళ్లాల లలితమ్మ, స్కూల్ కమిటీ చైర్మన్ గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు స్కూల్ ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి పిల్లల భవిష్యత్తుకు సంబంధించి పిల్లల తల్లిదండ్రులు ఎలా ఉండాలి , పిల్లల ప్రవర్తనపైన, చదువుపైన ఎలా శ్రద్ధ చూపాలి అనే విషయాలను చర్చించుకుని పిల్లలకు బంగారు భవిష్యత్తు కల్పించడం కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను చర్చిడం కోసం సంవత్సరానికి ఒకసారి లేదా రెండు సార్లు ఇటువంటి సమావేశాలను ఏర్పాటు చాలా సంతోషకరమైన నిర్ణయమని కనుక పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని పిల్లల పట్ల జాగ్రత్త వహించి పిల్లలకు మంచి విద్యను చదివించి ప్రయోజకులను చేసుకుంటే ఆర్థికంగా వెనుకబడిన మన కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా ముందడుగు వేసే అవకాశం ఉంటుంది కాబట్టి పిల్లల తల్లిదండ్రులు పిల్లల పట్ల వారి ప్రవర్తన పట్ల, వారి చదువులపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, కౌన్సిలర్ లలితమ్మ సూచించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ రకాల ఆటపోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు అలాగే మొక్కలు నాటించడమే కాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చిన స్కూల్ పిల్లలకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెళ్లాల మధుసూధనశర్మ, నూర్జహాన్, పరుశురాం , ఉపాధ్యాయులు విజయభాస్కర్ , ప్రసన్నకుమారి,సుబాన్, రమేష్ నాయక్, నాగార్జున, నరశింహులు, విజయమోహన్, మోనిక,శ్రీకాంతమ్మ మొదలైన వారు పాల్గొన్నారు..

# విద్యార్థుల బంగారు భవిష్యత్ బాట వేయడం కోసమే పెరెంట్స్ సమావేశం - కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ

**గోనెగండ్ల, జూలై 10, ప్రభాతవార్త :**




విద్యార్థులలో నైపుణ్యత, సృజనాత్మకత పెంచేందుకు వారి భవిష్యత్కు బంగారు బాట వేసేందుకు గాను సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ పెరెంట్స్, టీచర్ల సమావేశం ఏర్పాటు చేశారని రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ తెలిపారు.మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఉన్నత పాఠశాల యందు మోగా పెరెంట్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఎవరు ఏవృత్తి చేపట్టినా వారిని తీర్చి దిద్దేది మా త్రం ఉపాధ్యాయులే నని విద్యద్వారనే సామాజిక మారు ్ప సాధ్యం అవుతుందన్నారు.మన సీఎం దేశంలోనే మాన రాష్ట్రం విద్యలో ఉన్నత స్థానంలో ఉండేలా విజనరి ఆలోచనలతో విద్యావ్యవస్థను తీర్చి దిద్దుతున్నారని అన్నారు.విద్యార్థులకు డొక్క సీతమ్మ పేరుమీద మద్యహ్న భోజనం,సర్వేపల్లి రాధకృష్ణ పేరుమీద విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసిందన్నారు.పాఠశాలకు వెలుతున్న ప్రతి విద్యార్థికి తల్లికివందనం పథకం కింద రూ.13వేలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.అలాగే డీఎల్డీవో బాలకృష్ణారెడ్డి,ఎంపీడీవో మణిమంజరి, డాక్టర్ రంగారవళి, సర్పంచ్ హైమావతి, సతీష్, ఉపాధ్యాయులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదంఢ్రులు పాల్గొన్నారు.

# మునీశ్వరి ఎడుకేషనల్ ట్రస్ట్ చేయూత

**: పది పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకూ ప్రోత్సాహక బహుమతులు**

**చిప్పగిరి, జులై, 10, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ఆయా జడ్పీ పాఠశాలల నందు గత ఎడాది పది పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టాపర్లుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు మునీశ్వర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులను మెమొంటోలను అందజేశారు. గురువారం ఆయా పాఠ శాలల నందు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవం సభను ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మునీశ్వర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు బంటనహాల్ గ్రామానికి చెందిన బి. ఈశ్వరమ్మ, బి.మునెప్ప దంపతులు వారి కుమారులు డాక్టర్. బి రంగనాథ్, బి.రాజశేఖర్, బి.రాము, బి.రవళి ల సహకారంతో పరీక్షల్లో టాపర్ లాగా నిలిచిన చిప్పగిరి పాఠశాల చెందిన జి.అనూష కు రూ. 5000 నగదు,మొమెంటొ, ద్వితీయ స్థానంలో నిలిచిన సుభాన్ బి కీ రూ.3000,మెమొంటో,తృతీయ స్థానంలో జి ఎస్.భావన కు రూ.2000 నగదుతో పాటు మెమొంటో లను బహుకరించి అభినందించారు.అలాగే ఏరూరు జడ్పీ పాఠశాల నందు టాపర్లుగా నిలిచిన కే.వై.రజిని,పి.ఆదిత్య బి.కార్తీక్ లతోపాటు,నేమకల్ జడ్పీ పాఠశాలలో టాపర్లుగా నిలిచిన పి.అరవింద్, ఎస్.అమీనా, బి.వీరేష్లకు నగదుతో పాటు మెమొంటోలతో విద్యార్థులను, తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మునీశ్వర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ బి.రంగనాథ్ మాట్లాడుతూ పరీక్షలలో మరింత పోటీతత్వంతో పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఉద్దేశంతో ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. విద్యార్థులలో దాగి ఉన్న మరింత నైపుణ్యతను వెలికి తీసేందుకేనని,విద్యలో విద్యార్థిని, విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నదే తమ ట్రస్ట్ లక్ష్యమన్నారు.ఈ బహుమతుల ప్రధానోత్సవంలో ఆయా పాఠశాలల హెచ్ఎం లు లతీఫ్, ఏకాంబరం, ఉపాధ్యాయులు రంగనాయకులు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సబ్సిడితో రైతులకు విత్తనాలు పంపిణీ

**క్రిష్ణగిరి, జూలై10, ప్రభాతవార్త :**



సబ్సిడితో కందులు,జొన్న విత్తనాల మినీ కిట్ను మండల వ్యవసాయ అధికారి మహేంద్ర,పత్తికొండ మార్కెట్యార్డు చైర్మన్ ఆలంకొండ యస్.కె నబిసాహెబ్ మండల టి.డి.పి అధ్యక్షుడు కటారుకొండ మర్రిశ్రీరాములు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి.డి.పి ప్రభుత్వం అదికారంలోకి వచ్చాక రైతులకు సకాలంలో విత్తనా లు అందజేస్తున్నామన్నారు.వర్షాలు సమృద్ధిగా పడుచున్నందున రైతన్నలు వీటిని సద్విని యోగపరుచుకోవాలన్నారు.వ్యవసాయ అదికారుల సూచనలతో విత్తనాలను విత్తుకోవాలని సూచించారు. వ్యవసాయ విస్తరణాదికారులు అనిల్కుమార్, బీమ్లానాయక్ టి.డి.పి నాయకులు రామకృష్ణాపురం దామోదర్నాయుడు, సెక్రటరీ గురుస్వామి, తెలుగు యువత అధ్యక్షులు బొంతిరాళ్ల రఫీ సాహెబ్ పాల్గోన్నారు.

# ప్రతి ఒక్కరికి విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**– పాఠశాలల్లో ఘనంగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం**




**పాములపాడు రూరల్, జూలై 10, ప్రభాతవార్తః**

ధనిక, పేద తేడా లేకుండా ప్రతిఒక్కరికి విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మండల ప్రత్యేక అధికారి ఎంఈఓ రాజు, ఎంపీడిఓ చంద్రశేఖర్, తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంఈఓ–2 సుభాషిని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం పాములపాడు మండలంలో గురువారం అన్నిపాఠశాలలు, కళాశాలల యందు పండుగ వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థి విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తలిదండ్రులకు కనువిందుచేశారు. కస్తూరిపాఠశాలలో బాలికలు యోగా, ఆటపాటలు నిర్వహించారు. నాట్యాలు డ్యాన్సులు చేశారు. తల్లిదండ్రులకు ఉపాద్యాయులు పలు సూచనలుచేశారు. ప్రభుత్వం ప్రతివిద్యార్థి చదువుకోవాలనే ఉద్దేశంతో తల్లికి వందనం రూ.15 వేలు, పుస్తకాలు, యూనిఫాం, డొక్కాసీతమ్మ మధ్యాహ్నభోజన పథకం అన్ని విధాలుగా ప్రభుత్వం ప్రోత్సహించి విద్యను అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు మాణిక్యమ్మ, వరప్రసాద్రావు, సావిత్రమ్మ, బాలమల్లేశ్వర్రెడ్డి, మేకల భాస్కర్, మంగమ్మబాయి, కోట్ల చంద్రారెడ్డి, రామస్వామి, అత్తరున్నిసా బీ, లత, చింతల నారాయణ, టిడిపి నాయకులు తిమ్మారెడ్డి, రవీంద్రనాథ్రెడ్డి, వెంకటేశ్వరరావు, గోవిందు, శివశంకర్రెడ్డి, స్వాములు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# దేశం కోసం మధ్యవర్తిత్వం అవగాహన సదస్సు

**నందికొట్కూరు,జూలై 10,ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవాసంస్థ అధ్యక్షురాలు శ్రీమతిఏ. శోభారాణి మధ్యవర్తిత్వ న్యాయ వాదులు, పారాలీగల్ వాలెంటీరకు దేశ కోసం మధ్య వర్తిత్వంపై అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ సదస్సులో జడ్జి మాట్లాడుతు కోర్టులలో అపష్కృతంగా పెండింగ్లో ఉన్న వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా రాజీపడి కేసులను త్వరితంగా పూర్తి చేసుకొన వచ్చునన్నారు. మధ్యవర్తిత్వం కలిగే లాభాలను న్యాయవాది జె.వెంకట్రాముడు కక్షిదారుకు వివరించి ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ కకార్యక్రమం ఈ నెల10 నుండి 16వ తేదీ వరకు అవగామాన సదస్సులు జరుగుతాయన్నారు. పారా లీగల్ వాలెంటీర్లు శోభారాణి, కేజియా, రెహామాన్, హుసేన్ మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

# రహదారి నియమాలు పాటించండి

**చాగలమర్రి, జూలై 10, ప్రభాతవార్త :**



వాహనదారులు తప్పకుండ రహదారి నియమాలను పాటించాలని రాయలసీమ ఎక్స్ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు హెడ్ మదన్మోహన్, ఆర్ఓఎం నరేశ్వర్రెడ్డి, ఎజిఎం శ్రీనివాసులు తెలిపారు. గురువారం స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయసమావేశంలో రహదారి భద్రత పాటించాల్సిన నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడుపరాదన్నారు. ద్విచక్రవాహనదారులందరు హెల్మెట్ ధరించాలని సూచించారు. తల్లిదండ్రులు మైనర్లైన పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సిపిఆర్ చికిత్సపై నమూనాలు ప్రదర్శించారు. హెచ్ఎం జీవయ్య, కమిటీ చైర్మన్ జల్సాగౌస్, టోల్ప్లాజా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కరించాలని జాతీయ రహదారిపై రాస్తారోకో..



**పాములపాడు రూరల్, జూలై 10, ప్రభాతవార్త:** పాములపాడు మండలం తుమ్మలూరు గ్రామంలో గత కొద్ది రోజులుగా త్రాగునీటి సమస్య ఉందని తాగునీటి సమస్యపరిష్కరించాలని గ్రామస్థులు వందల సంఖ్యలో జాతీయ రహదారి-340సిపై రాస్తారోకో నిర్వహించారు. రహదారికి ఇరువైపుల వాహనాలు నిలిపివేశారు. సర్పంచ్ వర ప్రసాద్‌రావు, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు వెంకటేశ్వర్‌రావు, బాలయ్య, యేసేపులు మాట్లాడుతూ జాతీయ రహదారి పనుల్లో పైపులైన్లు పూర్తిగా డ్యామేజ్ అయ్యాయని గ్రామానికి ఓవర్‌హెడ్ ట్యాంకుకు నీళ్ల ఎక్కడంలేదని నీళ్లలేక గ్రామంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. జాతీయ రహదారి పనులు చేసే కాంట్రాక్టరు పైపులైన్లు శాశ్వత పరిష్కారం దిశగా ఐరన్ పైపులు వేయాలి. లేదంటే సర్వీసు పక్కన స్థలాన్ని చూపాలని వారు డిమాండ్‌చేశారు. రోడ్డుపక్కల కొద్దిగా కూడ జాగ లేకుండా ఇల్లు నిర్మించుకున్నారు. ఇళ్ళకిందనే పైపులైన్లు ఉన్నాయని పైపులైన్లు లీక్‌కావడంతో తాగునీటి సమస్య ఏర్పడిందని ఉన్నంతాధికారులు స్పందించి తగిన పరిష్కారం చూపాలన్నారు. రాస్తారోకో చేస్తున్న సమస్యంలో కర్నూలు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఏడి, ఆత్మకూరుప్రత్యేక అధికారి తులసిదేవి ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయి ఆమె ముందుకు వచ్చి గ్రామస్థుల సమస్యలు అడిగి తెలుసుకొని తక్షణమే జాతీయ రహదారి పీడీతో చరవాణిలో మాట్లాడి గ్రామస్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కారం అవుతుందని హామి ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. సంఘటన స్థలానికి తహశీల్దార్ సుభద్రమ్మ, ఎస్ఐ సురేష్‌బాబు, అర్‌డబ్ల్యుఎస్ సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.

# సాందీపని విద్యాలయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం

**ఆదోని అర్బన్,జూలై 10,ప్రభాతవార్త :**



పట్టణంలోని సాందీపని విద్యాలయం నందు కరస్పాండెంట్ జోస్న అధ్యక్షతన గురువారం పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కరస్పాండెంట్ జోష్ణ, ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పిల్లల భవిష్యత్తుకు సంబంధించి పిల్లల తల్లిదండ్రులు ఎలా ఉండాలి..ఉపాధ్యాయులు ఎలా ఉండాలి..పిల్లల ప్రవర్తన..చదువుపై..ఎలా శ్రద్ధచూపాలి అనే విషయాలపై చర్చించుకుని పిల్లలకు బంగారు భవిష్యత్తు కల్పించడం కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను చర్చించడం కోసం ఇలాంటి సమావేశాలు నిర్వహించడం ఎంతో అవసరమన్నారు. పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని పిల్లల పట్ల జాగ్రత్తలు వహించి పిల్లలకు మంచి విద్యను అందించి ప్రయోజకులను చేస్తే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు సామాజికంగా ముందడుగు వేసే అవకాశాలు ఉంటాయన్నారు. కావున పిల్లల తల్లిదండ్రులు పిల్లల పట్ల, వారి ప్రవర్తన పట్ల, వారి చదువు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది ఈరన్న, షాహినాజ్, రాజేశ్వరి, శిరీష, వెంకటరమణ, ఉషా, సమీరా, నస్రిన్ సునంద, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**పగిడ్యాల, జూలై 10,ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం గురువారం పగిడ్యాల మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఆయా పాఠశాలల హెచ్‌ఎం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందనీ మండల విద్యాశాఖాధికారి -2 యర్రం మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. 4 జెడ్పీపాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, 22,యూపిపాఠశాలలు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, కస్తూర్భాపాఠశాల, ఏపి మోడల్‌స్కూల్, ప్రైవేట్ శ్రీశారదాస్కూల్ , మోక్షేశ్వర విద్యామందిర్ పాఠశాలలో మెగా పేరెంట్స్,టీచర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా మెగా పేరెంట్స్‌టీచర్ల సమావేశం నిర్వహించారు. ప్రథమంగా విద్యార్థినీలు వారి తల్లిద ండ్రలకు పాధాభివందనం చేసి వారి ఆశీర్వాదాలు పొందారు. ముఖ్యఅతిథుల ప్రసంగాలు అనంతరం విద్యార్థినీల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పగిడ్యాల జడ్పీపాఠశాలలో " రఘుకులతిలకా రారా నీనెత్తిముద్దులాడెదరా గోకుల రామారావా నీనెత్తిముద్దులాడెదరారా " రాములమ్మ ఓ రాములమ్మఓ ఓహోరాములమ్మ అపే పాటలకు వేసిన కోలన్న లాటం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిద ండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అలరించిన ఆత్మీయ సమావేశం

**కోడుమూరు,జులై 10, ప్రభాతవార్త ః**

కోడుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమావేశాలు ఎంతో అలరించాయి. కూటమి ప్రభుత్వం విద్యా సంస్థలల్లో చదివే విద్యార్థుల నుంచి ఉత్తమ ఫలితాల సాధనలో భాగంగా నిర్వహించిన మేగా తల్లీదండ్రులు,ఉపాధ్యాయులతో సమావేశాల వల్ల ఒక కొత్త ఒరవడిని తీసుకురావలనే లక్ష్యసాధనలో నిర్వహించిన కార్యక్రమాలు నేడు అన్ని చోట్ల విజయవంతం అయ్యాయి. ఈ ఆత్మీయ సమావేశాలకు విద్యార్థుల తల్లీదండ్రులు భారీగా తరలొచ్చారు. వీరితో కళాశాల ప్రాంగణాలల్లో ఆటల పోటీలు,పాటల ప్రదర్శనలు ఎంతో అలరించాయి. ప్రభుత్వం చూపిన ఈ కలయికపై పేరెంట్స్ హృదయాలను కల్చి వేశాయి. అందరూ సమ్మైళనంతో కలిసి ఆనందంగా గడిపిన కార్యక్రమాలు సంతృప్తిని నిచ్చాయి. కళాశాలల్లో తల్లీదండ్రులకు పాదాభివందనాలు చేయించారు. అంతే గాక వారికి పూలమాలలతో ఘనంగా సత్కారాలు, సన్మానాలతో పాటు సహపంక్తి భోజనాలతో ఆ ప్రాంతమంతా పండగ వాతవర్ణంలా కనిపించింది. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.షేక్షావలి, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి,స్థలదాత మునాని సూర్యచంద్రారెడ్డి, ధర్మారెడ్డి, విద్యార్థుల తల్లీదండ్రులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్ తల్లిదండ్రుల చేతుల్లోనే

**చాగలమర్రి, జూలై 10, ప్రభాతవార్త :**

పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని బర్డ్స్ డైరెక్టర్ పాల్‌రాజారావు, విశ్రాంత జిల్లా అటవీశాఖాధికారి చాణిక్యరాజులు తెలియజేశారు. గురువారం మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలో బర్డ్స్ విద్యాసంస్థల్లో హెచ్‌ఎం సింధూర ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల మెగా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం నేర్చుకోవడం ద్వారానే విద్యార్థులు ఉన్నతశిఖరాలకు అధిరోహించగలరన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అంది పుచ్చుకుని కొత్త విషయాలు నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులకు ఆహ్లాదకర వాతావరణంలో వివిధరకాల ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులతో వారి తల్లులకు పాదాభివందనం చేయించారు. అలాగే చైతన్యభారతీ ఉన్నతపాఠశాలలో కరస్పాడెంట్ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో, రాఘవేంద్ర ఉన్నతపాఠశాలలో ఆ పాఠశాల కరస్పాండెంట్ సుదర్శనరెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం నిర్వహించి బహుమతులు అందజేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రాథమిక, ఉన్నతపాఠశాలల్లో ఆయా పాఠశాల విద్యాకమిటీ చైర్మన్లు, హెచ్‌ఎంల ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ, ఎంపిటిసి వెంకటరాముడు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్, షంషీర్, దేవదానం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం పై వారోత్సవాలు

**కర్నూలు ప్రతినిధి, జులై 10,ప్రభాతవార్త :**

సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి గారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గారు గురువారం నాడు కర్నూలు నందలి బ్యాంకు మేనేజర్లు, చిట్ ఫండ్ మేనేజర్లు మరియు మున్సిపల్ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, రెవిన్యూ అధికారులకు మధ్యవర్తిత్వం ద్వారా కేసులను ఎలా పరిష్కరించాలో అనే దానిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జడ్జి గారు మాట్లాడుతూ ఈ నెల 10 వ తేది నుండి 16 వ తేది వరకు ఉమ్మడి జిల్లాలలో మధ్యవర్తిత్వంపై అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. మొదటి రోజు భాగంగా కర్నూలు నందలి బ్యాంకు మేనేజర్లు, మున్సిపల్ అధికారులు, చిట్ ఫండ్ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు మీడియేషన్ వలన కలిగే లాభాలు అలాగే మీడియేషన్ ఉపయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరించుతారో తెలియజేశారు. ఈ మీడియేషన్ వల్ల సమయం వృధా కాదు ఎటువంటి డబ్బు ఖర్చు పెట్టాల్సిన పనిలేదు కక్షిదారులకు సరళంగా త్వరగా న్యాయం లభిస్తుందని తెలిపారు. ఈ మెడియేషన్ ద్వారా పరిష్కారమైన కేసులపై అప్పిలుకు ఆస్కారం ఉండదని తెలియజేశారు. అనంతరం మీడియేషన్ పై శిక్షణ పొందిన న్యాయవాది ఉమాదేవి మాట్లాడుతూ వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 89 క్రింద పరిగణించేదే మధ్యవర్తిత్వం అని తెలిపారు. దీనివల్ల కోర్ట్ లో కేసులు విచారణ వరకు వెళ్లకుండా పరిష్కరించు కోవచ్చు అని అన్నారు. మరొక మీడియేషన్ న్యాయవాది ఆశా బాయ్ మాట్లాడుతూ మధ్యవర్తిత్వంలో కక్షి దారులు తమకు అనుకూలమైన రీతిలో పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు.

# విద్యార్థులు అంకితభావం తల్లిదండ్రుల నిబద్దత విద్యారంగ పురోగతికి మూలస్థంభం

**నందికొట్కూరు,జూలై 10,ప్రభాతవార్త:**

విద్యార్థుల అంకితబావం తల్లిదండ్రుల సహాకారం ఉపాధ్యాయుల నిబద్ధత విద్యారంగ పురోగతికి మూలస్థంభమని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి,తహాసిల్దార్ బి.శ్రీనువాసులు అన్నారు. గురువారం స్తానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల(మెగాపి.టి.ఎం) పిల్లల బాంగారు భవిషత్తు కోసం బడి వైపు ఒక అడుగు అనే నినాదంతో చేపట్టిన కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు సావిత్ర అధ్యక్షతన పండుగ వాతావరణంలా నిర్వహించారు.ఈ సంధర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల అభివృద్దిపై తమ అభిప్రాయాలు సూచనలు చర్చించుకున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, పాధ్యాయులు ఆటల పాటల, సాంస్కృతికి కార్యక్రమాలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సుబాన్, ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, కౌన్సిలర్లు లాలుప్రసాద్, విద్యా కమిటీ చైర్మన్లు ఉమాదేవి, శ్రీనువాసులు, శ్రీరాములు, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలి

**తుగ్గలి,జూలై 10,ప్రభాతవార్త:**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలని జొన్నగిరి ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఆంజనేయులు, గుంత రఘు తెలిపారు. గురువారం మండల పరిదిలోని జొన్నగిరి ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హారినారాయణ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థి దశలోనే విద్యార్థులు బంగారు భవిషత్తు ప్రణాళికను సిద్దం చేసుకొని చదవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రతి విషయాన్ని గమనిస్తూ పిల్లలు చెడు వ్యసనాలలో పడ కుండా చూడాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యా కమిటీ చైర్మన్ ఆంజనేయులుకు ఉపాధ్యాయురాలు శారదలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుంకప్ప, పులికొండ, జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ 19వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి ఉమెన్స్ కమిటీ

**కర్నూలు, జులై 10, ప్రభాతవార్త ప్రతినిధి, :**

కర్నూల్ నగరంలో స్థానిక కార్మిక కర్షక భవన్ నందు జూలై 11 12 తేదీలలో జరుగు డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా యువతుల కమిటీ పిలుపునిచ్చింది. యువతుల కమిటీ సమావేశం సుందరయ్య భవన్ నందు డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీష మాట్లాడుతూ అందరికీ విద్యా ఉపాధి కోసం భారతదేశంలో తరతరాలుగా కొనసాగుతున్న కుల మత లింగ ప్రాంత వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడుతున్న సంఘం డివైఎఫ్ఐ అని తెలిపారు. అనేక పోరాటాలు సేవా కార్యక్రమాలు చేపట్టి దేశంలోనే గర్వించదగ్గ గుర్తింపు సాధించిన సంఘం జిల్లా మహాసభలు జరుగుతున్న సందర్భంగా జిల్లాలోని యువతీ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లాలో డివైఎఫ్ఐ డీఎస్సీ, గ్రూప్ 2, కానిస్టేబుల్, అనిమల్ హస్బండరీ నోటిఫికేషన్ల కోసం అలాగే స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య రోడ్ల సమస్య విద్యుత్ సమస్యపై ఆందోళనలో పోరాటాలు నిర్వహించామని తెలిపారు. అలాగే యువతీ యువకులను మంచి మార్గంలో నడిపించడానికి అనేక సదస్సులు సమావేశాలు సెమినార్లు నిర్వహించామని తెలిపారు. నార్కోటిక్ డ్రగ్స్ , నిరుద్యోగం అంతం డివైఎఫ్ఐ పంతం అనే నినాదంతో అవగాహన సదస్సులను నిర్వహించినామని తెలిపారు. గత మూడు సంవత్సరాలలో డివైఎఫ్ఐ చేసిన పోరాటాలు ఆటల పోటీలు యూత్ సదస్సులను సమీక్షించి రాబోయే కాలంలో మరింత మెరుగ్గా ఎలా చేయాలో కర్నూలు జిల్లా అభివృద్ధికి జిల్లాలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని, పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేయబోతున్నామని తెలిపారు. ఈ.రాధ, ప్రత్యూష, వరలక్ష్మి, షాహిన్, సుకన్య, ఎం రాధా, మాలన్, విజయ లక్ష్మి, వేనమ్మ సోనియా పాల్గొన్నారు.

# నరసింహుడి కుటుంబాన్ని ఆర్థిక సహాయం అందజేసిన -సుబ్రహ్మణం

**గోనెగండ్ల, జూలై 10, ప్రభాతవార్త:**



గత సంవత్సరం క్రితం మృతి చెందిన నరసింహుడు కుటుంబాన్ని ఆర్థిక సహాయం శ్రీరామపాఠశాల కరస్పాండెంట్, హెడ్ మాస్టర్ సుబ్రహ్మణ్యం గురువారం అందజేశారు.నరసింహుడు కూతురికి 5వ తరగతి వరకు ప్రతి సంవత్సరం రూ.5వేలు చొప్పున అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.2003,2004 బ్యాచ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నరసింహుడు తమ దగ్గర చదివిన విద్యార్థి అని అన్నారు. నరసింహుడు కూతురుకు లీలావతికి చదువుకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు.చెపిన మాట ప్రకారం ఈ సంవత్సరం లీలావతికి ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే గురుకుల,నవోధయ కొచింగ్ కూడా ఇస్తానని అన్నారు.నరసింహుడుతో పాటు చదవిన 2003 పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హజరైయారు.లీలావతికి ఆర్థిక సహాయం అందజేసిన శ్రీరామ పాఠశాల హెడ్‌మాస్టర్‌కు కృతజ్ఞాతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,2003 పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**: పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలి చదువుతూనే భవిష్యత్తు పునాది వేయాలి**

**: టిడిపి జిల్లా మాజీ జడ్పిటిసి సభ్యులు మీనాక్షి నాయుడు**

**చిప్పగిరి, జులై,10, ప్రభాతవార్త**

మహిళలు చదువుతోపాటు, విద్యా ఉద్యోగ, అన్ని రంగాలలో రాణించాలని, టిడిపి జిల్లా జడ్పిటిసి ల సంఘం మాజీ అధ్యక్షుడు ఏరూరు మీనాక్షి నాయుడు, చిప్పగిరి ఎంపిటిసి ఎల్లంకి రజిని, చిప్పగిరి ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు, చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు, మండల స్పెషల్ అధికారి వినుకొండ డాక్టర్ రంగనాథ బాబు పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన చిప్పగిరి కస్తూరి బా బాలికల పాఠశాలలో, కళాశాల ప్రిన్సిపల్ సౌజన్య ఆధ్వర్యంలో, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి, ఆత్మీయ సమ్మేళనం సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులోనే పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అవలంబించాలని కోరారు. మేము మహిళల కదా వంట గదులకే పరిమితం అనుకోకుండా మంచి చదువులు చదివి భవిష్యత్తు పునాదిని వేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఆత్మీయ సమ్మేళనం ద్వారా విద్యార్థినిలు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి చేసుకునే గొప్ప పండుగనారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్,ఆత్మీయ సమ్మేళనం ద్వారా విద్యార్థులకు మరింత మెరుగుపడేందుకు రాష్ట్రంలో ప్రతి మండలంలో ఈ ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటున్నారు అన్నారు. విద్యార్థినిలు చదువుకునే సమయంలో సెల్ ఫోన్లకు అలవాటు పడకుండా, అదేవిధంగా మోసపోకుండా ముందు జాగ్రత్తతో చదువుకోవాలన్నారు. అనంతరం చిప్పగిరి ఎస్సై ఏపీ శ్రీనివాసులు మాట్లాడుతూ దేశభక్తి అంటే ఏమిటి అనే అంశంపై మహిళలు విద్యార్థినిలు తీసుకుంటున్న తీసుకోవలసిన జాగ్రత్తలపై తెలియజేశారు. అనంతరం ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న దుస్తులను అందజేశారు. కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**: బారులు తీరిన భక్తులు**

**ఎమ్మిగనూరు జూలై, 10 ప్రభాతవార్తః**

గురుపౌర్ణమి పురస్కరించుకుని ఎమ్మిగనూరు పట్టణంలో వెలసిన సాయిబాబా ఆలయాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. సాయిబాబా ఆలయాల్లో వివిధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. బాబా దర్శనం కోసం వేకువజాము నుంచే భక్తులు బారులు తీరారు. ఉదయం 6 గంటల నుంచి సాయి మందిరాల్లో వేడుకలు ప్రారంభమయ్యాయి. గురుపూజ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. సాయినాథ ఆలయంలో బాబాకు ఆలయ అర్చకులు పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళా బృందం పాడిన గీతాలు, చిన్నారుల భరతనాట్యం నృత్యాలు భక్త జనంలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించాయి. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. బాబాను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు కూడ ఏర్పాటు చేయడం జరిగింది.

# పాఠశాలల దగ్గర " మెగా సందడి "

**: సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న విద్యార్థులు .. : ఆట పోటీల్లో పాల్గొన్న తల్లిదండ్రులు**

**: ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత : సమావేశానికి హాజరైన ప్రముఖులు**

**పెద్దకడబూరు, జూలై 10, ప్రభాతవార్త:**

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఒకే రోజు విద్యార్థులు, తల్లిదండ్రుల తో కలిసి మెగా ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు పెద్దకడబూరు మండలంలో నౌలేకల్ మేక దోనా చిన్నతుంబలం బసలదొడ్డి గవిగట్టు పీకలబెట్ట జాలవాడి కంబదహాల్ హెచ్ మురవని దొడ్డిమేకల రాగిమాన్ దొడ్డి చిన్నకడబూర్ హనుమాపురం బాపురం పెద్దకడబూరు జిల్లా పరిషత్ ,మోడల్ స్కూల్, కేజీబీవీ రెయిన్బో , తదితర పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశంలో మెగా సందడి నెలకొంది పండుగ వాతావరణం లో ఆత్మీయ సమావేశాన్ని ఉపాధ్యాయులు నిర్వహించారు ఈ సమావేశాలకు ఎంపీపీ శ్రీవిద్య మాజీ ఎంపీపీ శశిరేఖ టిడిపి రాష్ట్ర నాయకులు రమాకాంత్ రెడ్డి వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి అలాగే ఎంపీడీవో ప్రభావతి మండల విద్యాధికారులు సువర్ణ రామ్మూర్తి లు ఆయా పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు సమావేశానికి వచ్చిన తల్లిదండ్రులకు రాజకియ నాయకులకు ప్రజాప్రతినిధులకు పాఠశాల విద్యార్థులు పూలతో స్వాగతం పలికారు తల్లిదండ్రులకు పాదాభివందనం చేశారు పాఠశాలలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పేరెంట్స్ ని ఆకట్టుకున్నాయి పిల్లల తల్లిదండ్రులు కూడా తాడు బల ప్రదర్శన చైర్స్ , పరుగు పందెం, కబడ్డీ ఆట పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు అనంతరము గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు గత పదవ తరగతిలో పాఠశాల టాపర్ గా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశం విజయవంతంగా నిర్వహించడంతో పిల్లల తల్లిదండ్రులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో అయ్యా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్య కమిటీ చైర్మన్ లు టిడిపి వైసిపి గ్రామాల ముఖ్య నాయకులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిట కిటలాడిన బాబా మందిరాలు

**కొలిమిగుండ్ల, జూలై 10, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కొలిమిగుండ్ల, ఎర్రగుడి అంకిరెడ్డిపల్లె గ్రామాల్లో షిరిడి సాయిబాబా ఆలయాల్లో గురువారం గురుపౌర్ణమి సందర్భంగా భక్తులు ఉదయం నుండి బాబాకు పూజలు చేసి పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం కూడ దేవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి సాయిబాబాను దర్శించుకుంటున్నారు.

# విద్యార్థులతోనే దేశప్రగతి

**క్రిష్ణగిరి, జూలై10, ప్రభాతవార్త :**



విద్యార్థులతోనే దేశప్రగతి సాధ్యమని మాజీ జెడ్.పి.టి.సి కె.యి జయన్న,మాజీ యం.పి .పి జయమ్మ అన్నారు.గురువారం కంభాలపాడు ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొన్నారు. యువతతోనే దేశ భవిష్యత్తు ఆదారపడి ఉందన్నారు.పిల్లలు బాగా చదువుకొని విద్యలో రాణిస్తే వారి కుటుంబం బాగుందన్నారు.అలాగే దేశానికి ఉపయోగంగా ఉంటుందన్నారు.నేటి విద్య విధానం అభివృద్ధి చెందటం వలన మన దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి ది శలో దూసుకొని పోతుందన్నారు.మనం 4వ ఆర్థిక శక్తిగా ఎదిగామన్నారు.తల్లిదండ్రులు కూడ ఇందులో భాగం కావాలన్నారు.పిల్లలను పనిలోకి తీసుకోకుండా బడికి పంపాలన్నారు.ప్రభుత్వం అన్ని రకాల వసతులను మీకు కల్పిస్తుందన్నారు.తల్లికి వందనం ముఖ్యమంత్రి అమలు చేశాడన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు,హస్టల్ వార్డన్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గోన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**వెలుగోడు, జూలై10, ప్రభాతవార్త:**



వెలుగోడు పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం గురుపౌర్ణమిని పురస్కరించుకొని వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగోడు పట్టణంలోని శ్రీ శిరిడి సాయిబాబు అలయంలో ఉదయం నుంచేకాకడ హారతి, రుద్రాభిషేరం, విష్ణుసహస్రనామ పారాయణం, సాయి సత్య వ్రతం, హారతి, తదితర ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హారజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాని నిర్వహించారు. అలయంలో గురు పౌర్ణమి వేడుకలు విజయవంతం కావడానికి సహకరించి భక్తులందరికి అలయ సేవా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థుల విజయంలో గురువులు, తల్లిదండ్రులది కీలకపాత్ర

**నంద్యాల టెక్కె, 10 జూలై, ప్రభాతవార్త:**



విద్యార్థుల విజయంలో గురువులు, తల్లిదండ్రులది కీలక పాత్రని బిల్లల్లాపురం గ్రామ సర్పంచ్ సంకల రమణమ్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ కార్యక్రమం గురువారం నంద్యాల మండలం బిల్లల్లాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనానికి గ్రామ సర్పంచ్ సంకల రమణమ్మ, సంకల వెంకటసుబ్బయ్య, భూమా కృష్ణారెడ్డి, చెన్నయ్య ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం గురువులు, తల్లిదండ్రులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని అలాగే విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదవడం వల్ల ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని తెలిపారు.

# ఘనంగా మేగా ఆత్మీయ సమావేశాలు

**కోడుమూరు, జులై 10, ప్రభాతవార్త ః**



కోడుమూరు మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ విద్యా సంస్థలతో పాటు,ప్రభుత్వ,ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో గురువారం ఘనంగా ఆత్మీయ సమావేశాలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన తల్లీతండ్రులు, ఉపాధ్యాయులతో మేగా సమావేశాల కార్యక్రమంలు విజయవంతం జరిగాయి. అన్ని విద్యా సంస్థలల్లో ఈ కార్యక్రమాలకు విద్యార్థుల తల్లీదండ్రులను ప్రత్యేక ఆహ్వానంతో ప్రభుత్వం నిర్ధేశించిన కార్యక్రమాలను రూపొందించారు. విద్యార్థులకు చదువు పట్ల ద్యాస, వారి నడవడికలల్లో భవిష్యత్ బంగారు బాట సాగేలా వారికి నిర్ధేశించే ఉత్తమ మార్గాలను సూచించే విధంగా విద్యా సంస్థలల్లో దిశ దిశానిర్ధేశాలు చేయడంతో వాటిని తిలకించిన విద్యార్థుల తల్లీదండ్రులకు కలిగిన అప్యాయతలను వారి ఆనందాలు వెల్లువెరిసాయి. స్థానిక జిల్లా పరిషత్ బాలుర,బాలికలు,మోడల్ పాఠశాలలతో పాటు స్థానిక కోట్ల విజయభాస్కరరెడ్డి జూనియర్ కళాశాలల్లో మేగా తల్లీదండ్రులు,ఉపాధ్యాయులతో సమావేశాలు ఎంతో అలరించాయి. ఆ తరువాత వారితోనే ఆటల పోటీలు,తల్లీతండ్రులకు పాదాభివందనాలు అబ్బురపర్చాయి. అంతే గాక వారితో ప్రతిజ్ఞలు చేయడంతో విద్యార్థులకు ప్రత్యేక ఆకర్షనగా కనిపించింది. ఈ కళాశాలల్లో జరిగిన ఆత్మీయ సమావేశానికి కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భాగ్యరత్న,ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంద్రయ్య, కళశాల డైరెక్టర్ గోట్ల శేఖర్, ప్రిన్సిపాల్ విజయకుమార్, అద్యాపకులు నాగరాజు, తిరుమల, బాలస్వామి, వెంకటేష్, కరిస్మా, సునీత, సుదర్శన్, శేఖర్, ఉన్నికుమార్, ఆంజినేయులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిదండ్రుల దినోత్సవ వేడుకలు

**కోవెలకుంట్ల, జూలై 10,ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం నూతన ంగా ప్రవేషపెట్టి తల్లిదండ్రుల దినోత్సవ పండుగను కోవెలకుంట్ల పట్టణంలో అన్ని పాఠశాల్లో ఘనంగా నిర్వహించారు,ఇందులో బాగంగా స్థానిక సప్తగిరి పాఠశాలల్లో కరస్పాడెంట్ నాగేశ్వరరెడ్డి నేతృత్వంలో ప్రగతి పబ్లిక్ స్కూలు నందు యస్ఎ గఫూరు నేతృత్వంలో ,చిదానంద స్కూలు నందు కరస్పాడెంట్ గురుస్వామి, సారధ్యలో శ్రీనివాస స్కూలు నందు కరస్పాడెంట్ భూపాల్‌రెడ్డి, అదర్శ నందు కరస్పాడెంట్ శ్రీనివాసయాదవ్, వికాస్‌లో వినోద్‌కుమారు, అలాగే అన్ని ప్రభుత్వం పాఠశాల్లో అయా ప్రదానోపాధ్యాయుల నేతృత్వంలో వీటిని ఘనంగా నిర్వహించారు.

# కోటకందుకూరులో సుపరిపాలనలో తొలి అడుగు

**ఆళ్లగడ్డ, జూలై 10, ప్రభాతవార్తః**

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అదేశాల మేరకు ఆళ్లగడ్డ మండలంలోని కోట కందుకూరు గ్రామంలో గురువారం టిడిపి మాజీ సర ్పంచ్ నల్లగట్ల రాంమోహన్‌రెడ్డి, ఆర్ల శ్రీనివాసులు, ఆర్ల పెద్ద సుబ్బయ్యల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. హాయసాబు గారి ఉశేన్‌వలి, గాజుగూడ వీధి సున్నెసాబు బాష, సుద్దపల్లె మదార్ బాషా, ఉమర్ వలి, మర్రిపల్లె పక్కీర్‌బాషా,శుద్దపల్లె మాబు పీర్, ఓబన్న, యాదవు నాగేంద్ర, చాకలి హరి, నన్నెబై గారి జైలాన్, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల పేరు ను నిలబెట్టాలి

**హోళగుంద, జూలై 10, ప్రభాతవార్తః**

ప్రత్యేక విద్యార్థి తమ తల్లిదండ్రులు చదువు నేర్పిన గురువులు పేర్లను నిలబెట్టాలని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ లు అన్నారు ఈ సందర్భంగా గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల హోళగుంద లో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు కార్యక్రమం గురించి వారు మాట్లాడుతూ తల్లి తండ్రులు తో అధ్యాపకులు భేటీ అయ్యి వారి పిల్లల చదువు ప్రవర్తన ఇతర అంశాల మీద చర్చించడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల మీద వారి ప్రవర్తన మీద ప్రత్యేక దృష్టి సాధించారన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలపై అధ్యాపకులతో కలిసి తమ పిల్లలపై సమాచారం తెలుసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమానికి తల్లి తండ్రులు తో పాటు ప్రజా ప్రతినిధులు, కళాశాల శ్రేయోభిలాషులు, దాతలు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు తమ అమూల్యమైన సలహాలు అందజేశారు. తల్లులకు పిల్లలు పాదపూజ చేశారు.తల్లులు లెమన్ స్పూన్ పోటీ లో మరియు తండ్రులు టగ్ ఆఫ్ వార్ లో పాల్గొని కార్యక్రమం మరింత ఉత్సాహంగా మార్చారు. పిల్లలు వారి తల్లి తండ్రులు ఉపన్యసించారు.మార్చి పబ్లిక్ ఎగ్జామ్ లో కాలేజీ టాపర్ లకు మరియు వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీ లో విజేతల కి మరియు లెమన్ స్పూన్ కాంపిటీషన్ లో విజేతలు అయిన తల్లులకు బహుమతులు... సర్పంచ్ ఛలవాది రంగమ్మ అంద జేశారు . అనంతరం విద్యార్థులు తల్లి తండ్రులు ప్రజా ప్రతినిధులు ,శ్రేయోభిలాషులు, దాతలు, అధ్యాపకులు అధ్యాపకేతర బృందం అందరూ కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయ వంతంగా ముగించారు కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు

# విద్య భవిష్యత్తు ను నిర్ణయిస్తుంది..

**: రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్**



**కర్నూల్ హాస్పిటల్ జూలై 10 ప్రభాతవార్త :** విద్య భవిష్యత్తును నిర్ణయిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ తెలిపారు.గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం 2.0 సందర్భంగా కర్నూలు టౌన్ మోడల్ హైస్కూల్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మంత్రి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ.. విద్య మన భవిష్యత్తుని నిర్ణయిస్తుందని, విద్యార్థులు ఈ విషయంపై శ్రద్ధ వహించి తమ భవిష్యత్తును తీర్చుదిద్దుకునే కోవాలని కోరారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను వారికి ఇష్టమైన విద్యను అభ్యసించే విధంగా ప్రోత్సహించాలని వారికి ఇష్టం లేని విషయం లో బలవంతంగా వ్యవహరించరాదని తెలిపారు. ఈ సమావేశాన్ని తల్లిదండ్రులు చక్కగా వినియోగించుకొని పాఠశాలల్లో తమ పిల్లల చదువు , వ్యవహారం ఏ విధంగా ఉన్నదని టీచర్ల ద్వారా తెలుసుకోవాలని తద్వారా పిల్లల కు కావలసిన సహకారం అందించాలని కోరారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి పోషకాహారం ఉండాలన్న ఉద్దేశంతో సన్నబియ్యం సరఫరా చేయిస్తున్నారని, స్కూల్ యూనిఫార్మ్ ,బ్యాగులు, పుస్తకాలు , షూస్ మొదలగునవి నాణ్యమైన ఉత్పత్తులను ఎంచుకొని అందిస్తున్నారని తెలిపారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తున్నారని తెలియజేశారు. ఇదే స్కూల్లో తల్లికి వందనం కార్యక్రమం కింద 97 తల్లుల ఖాతాల్లో నగదు విజయవంతంగా జమ చేయడం జరిగిందని, మిగిలిన 3 సమస్యలు ఆధార్, ఖాతా సంబంధిత లోపాల వలన తలెత్తాయని, వాటినీ త్వరలో పరిష్కరిస్తామన్నారు ఈ పాఠశాలలో గత సంవత్సరం దాదాపు 920 మంది విద్యార్థులు ఉండగా కూటమి ప్రభుత్వం చర్యల వలన ఈ సంవత్సరం దాదాపు 1150 మందికి చేరిందని ఇంకా అడ్మిషన్స్ కావాలని కోరుతున్నారని తెలియజేశారు. మా తండ్రి చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేస్తున్న సమయంలో ఈ పాఠశాలలో దాదాపు 22 గదులు, మినరల్ వాటర్ ప్లాంట్ మరియు ఆడిటోరియం నిర్మాణం చేయించారని తెలియజేశారు.ఈ సమావేశంలో పిల్లలు చేసిన నృత్య రూపకం అందర్నీ ఆకర్షించింది.ఈ సందర్భంగా మంత్రి టైక్వాండో పోటీలో మెడల్ సాధించిన విద్యార్థులను సన్మానించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేసి వారు ఇంటిదగ్గర మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను వారికి అప్పగించారు.ఈ సమావేశానికి కార్పొరేటర్ మోనిక రెడ్డి ఎంఈఓ లు సునీత , ఓంకార్ యాదవ్, హెడ్మాస్టర్ ప్రసాద్, విద్యా కమిటీ సభ్యులు మరియు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# మాంటిస్సోరి స్కూల్లో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్ మీట్ 2.0




**కర్నూలు విద్య జూలై 10 ప్రభాతవార్త :** స్థానిక ఏ క్యాంప్ క్యాంపు లో మాంటిస్సోరి విద్యాసంస్థలు పేరెంట్ టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాఠశాల డిప్యూటీ హెచ్ఎం కళ్యాణి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మధ్య సంబంధాన్ని మెరుగుపరచడంతోపాటు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి ప్రగతిని తల్లిదండ్రులకు వివరంగా తెలియజేశారు. కాగా గత ఏడాది పదవ తరగతి ఉత్తమ ఫలితాలు 99.3 ఉత్తీర్ణత సాధించామని ఈ ఏడాది 100 కి ఉత్తీర్ణతకు తమ వంతు కృషి చేస్తామని దీనికి తల్లి దండ్రుల సహకారం కూడా ఎంతో అవసరమని వారు తెలిపారు అనంతరం గణితం ఉపాధ్యాయుడు బియ్యమని మాట్లాడుతూ విద్యార్థుల విద్యా స్థాయి, ప్రవర్తన, ప్రతిభ, అవసరమైన మార్గదర్శకతపై వివరించారు. అంతేకాక, తల్లిదండ్రుల అభిప్రాయాలు కూడా సేకరించబడ్డాయి. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులకు తమ పిల్ల ల స్కూల్లో జరుగుతున్న కార్యకలాపాలపై స్పష్టమైన అవగాహన ఏర్పడింది. పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములుగా తల్లిదండ్రులను ప్రోత్సహించేందుకు ఇది మంచి వేదికగా నిలిచింది. విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు ఫోటో సేషన్ ఏర్పాటు చేశారు, తల్లులకు పుష్పాలిచ్చి పాదాభివందనం చేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలనే ఉద్దేశాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెచ్.ఎం. కళ్యాణి, గణితం ఉపాధ్యాయుడు బియ్యమని ఆంగ్ల ఉపాద్యాయుడు రఫీక్, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు అనురాధ, జీవశాస్త్రం ఉపాధ్యాయులు స్వరూప, డ్రాయింగ్ మాస్టర్ ఖా తదితరులు పాల్గొన్నారు.




# పేరెంట్స్ డే పాల్గొన్న.. మంత్రి బీసీ



**కొలిమిగుండ్ల, జూలై 10, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర మంతటా చేపట్టిన పేరెంట్స్ డే కార్యక్రమానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి గురువారం పాల్గొన్నారు.ఈ సందర ్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని మరియు కార్పొరేట్ పాఠశాలలకుధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఎదగాలని తెలిపారు. పిల ్లలు మంచి చదువులు చదివి ఉన్నతమైన స్థానాలకు వెళ్లాలని గ్రామానికి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, విద్యార్థి దశ నుంచి మంచి అలవాట్లు చేసుకోవాలని, చేడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.పాఠశాలలో మౌలిక వసతుల కోసం తమ సొంత నిధులైనా ఖర్చుచేసి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు మంత్రి హోదాలో ఉండి కొలిమిగుండ్ల మండలానికి కేవలం 8 రోజుల వ్యవధిలో రెండుసార్లు పర్యటించిన మంత్రి చరిత్రలో లేదని పలువురు ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడిఓ శివప్రసాద్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరామిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లికి వందనంతో రికార్డు సృష్టించాం

**- టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**

**- సుంకేశ్వరిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**



**మంత్రాలయం, జూలై10, ప్రభాతవార్త;** ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అమలు చేసిన తల్లికి వందనం పథకంతో రాష్ట్రంలో రికార్డు సృష్టించామని టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. గురువారం మండలలోని సుంకేశ్వరి గ్రామంలో సుపరిపాలనలో తలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రాఘవేంద్రరెడ్డి పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలను ఆరా తీశారు. తల్లికి వందనం పథకంలో ఇంట్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం డబ్బులు వచ్చినట్లు ప్రజలు తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు రాఘవేంద్రరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దబ్బల రోగప్ప, చావడి వెంకటేష్, లక్ష్మయ్య, సాగునీటి సంగం అధ్యక్షులు చంద్ర, లక్ష్మిరెడ్డి, రంగన్న, దేవదాసు, భీరప్ప, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా హబ్‌గా ఏపి గుర్తింపు

**- చేపల పెంపకం సాగుపై అవగాహన కల్పించాలి..**

**- ఘనంగా జాతీయ చేపల రైతు దినోత్సవం..**




**తుమ్మిగనూరు(కోసిగి), జూలై 10, ప్రభాతవార్త** చేపల పెంపకంతో పాటు విదేశాలకు సరఫరా చేస్తూ ఉపాధి అవకాశాలను కల్పిస్తూ రొయ్యల సాగు, ఆక్వాలో ఆంధ్రప్రదేశ్ నెంబరు వన్‌గా ఉంటూదేశంలోనే మొదటి గుర్తింపు పొందిందని మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి అన్నారు.. మండల పరిధిలోనని తుమ్మిగనూరు చేపల చెరువల సమీపంలో జాతీ చేపల రైతు దినోత్సవాన్ని జిల్లా మత్స్యశాఖ డిప్యూట డైరెక్టర్ రంగనాథ్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రాలయం ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి, ముత్తారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, జ్ఞానేషఫ్‌లు పాల్గొన్నారు.. ఈ సందర్భంగామత్స్యశాఖ అసిస్టెంట్ ఇన్స్‌పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో చేపలపెంపకం ఒక ప్రధాన వనరు, ఇది పెరుగుతున్న జనాభాకు ఆహార డిమాండ్ ను తీర్చడం ద్వారా, మంచి ప్రోటీన్స్ సరఫరా చేస్తుందన్నారు.. గ్రామీణప్రాంతాల్లో చేపల పెంపకం ఆర్థికంగా కీలకమైనద న్నారు.. ఉద్యోగాలను సృష్టించడం, ఆదాయానన్ని పెంచడం అనేక అనుబంధ పరిశ్రమల ద్వారాస్థానిక ఆర్థిక వ్యవస్థలకు మద్దతు ఇస్తుందన్నారు.. ఈ ప్రాంతంలో చేపలను మరింత పెంచేందుకుఅకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాడిగేని అయ్యన్న, ఎస్ఐ హనుమంత్‌రెడ్డి, ఆయా గ్రామాల చేపల రైతులు తదితరులు పాల్గొన్నారు..

# నియోజకవర్గంలో దళితవాడలు అభివృద్ధి చేయడమే.. లక్ష్యం..!

**: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**



**ఆత్మకూరు జులై 10 ప్రభాతవార్త :** శ్రీశైలం నియోజకవర్గం లో దళితవాడలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు గురువారం పట్టణంలోని సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఇందిరానగర్ కాలనీలో చేపట్టారు రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలోని ప్రజలకు సుపరి పాలన విజయవంతంగా కొనసాగిందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ రాత్రి పగలు తేడా లేకుండా ప్రజా శ్రేయస్సు కోసమే పాటుపడుతూ అభివృద్ధి సంక్షేమంపై ప్రత్యేక పరిపాలన కొనసాగిస్తున్నారు శ్రీశైలం నియోజకవర్గం లో దళితులకు అనేక సంక్షేమ పథకాలు గత టీడీపీ ప్రభుత్వంలో అందించడం జరిగిందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ రాష్ట్ర నాయకులు యూనిట్ ఇంచార్జి పటాన్ నాగూర్ ఖాన్ పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్ పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష వార్డు అధ్యక్షుడు పెరుమల శ్యాం బూత్ కన్వీనర్ నరసింహులు వార్డు ఉపాధ్యక్షులు పెద్దన్న సీనియర్ నాయకులు మురహరి రవికుమార్ మోటార్ షఫీ ఉల్లా జనసేన పార్టీ నాయకులు శ్రీరాములు అరుణ్ కుమార్ కొప్పారపు రవి ప్రసాద్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఉమాదేవి సరోజ శిరీష టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

